క్లుప్తంగా

వైభవంగా రుద్రాభిషేక వ్రతాలు



శాంతిహోమం నిర్వహిస్తున్న దృశ్యం

కవిటి: మండలంలోని కె.కపాసుకుద్దిలోని శ్రీరామలింగేశ్వర ఆలయసన్నిధిలో 38వ శివదీక్షల ముగింపు కార్యక్రమంలో భాగంగా ఏకాదశ రుద్రాభిషేకం, సామూహిక కుంకుమార్చనలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఆలయ అనువంశిక అర్చకులు, గురుస్వాములు నిరంజన్ రాణో, శంకర్‌రాణోల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక పురోహితుల సమక్షంలో లోకకల్యాణార్థం శాంతి హోమం చేపట్టారు. ఈ సందర్భంగా రెండువేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

కుళాయిల ఏర్పాటు పనులు ప్రారంభం



భూమి పూజ చేస్తున్న నాయకులు

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి పంచాయతీ సీతన్నపేట, ఉప్పరపేట గ్రామాల్లో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న కుళాయి పనులకు సర్పంచ్ కాల్ల సంజీవరావు, వైస్ ఎంపీపీ భోయిన నాగేశ్వరరావు ఆదివారం భూమిపూజ చేశారు. మేజర్‌పంచాయతీలోని ప్రతి ఇంటికీ మంచినీటి సదుపాయాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పంచరెడ్డి కృష్ణారావు, పిల్లల లక్ష్మణ ఉన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లను అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: అమ్మానాన్న చారిటబుల ట్రస్టు అధ్యక్షురాలు మరడ గృహలక్ష్మి సమకూర్చిన దుప్పట్లను నిరుపేదలకు ఆదివారం పంపిణీ చేశారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వవార్డు పరిధి సూదికొండ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ శిష్టు బృందావతి, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శిష్టు గోపిల చేతులమీదుగా దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో మరడ మనోజ్‌కుమార్, ఎస్.శ్రీనివాసరావు, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.


రోడ్డు పనులు పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: ఉద్దాన, తీర ప్రాంతాల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో మంత్రి సీదిరి అప్పలరాజు చొరవతో నెరవేరుతున్నాయని వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. వజ్రపుకొత్తూరు నుంచి అక్కుపల్లి మీదుగా కాశీబుగ్గ వరకు సుమారు రూ. 23 కోట్లతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ కాలం నాటి రోడ్డు ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కేవలం నాలుగు కిలోమీటర్ల రోడ్డు సక్రమంగా లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు సంభవించేవన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డు విస్తరణ పనులు చేపట్టడంతో సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు.

'ఆతిథ్య నిలయం' నిర్మాణానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

కంచిలి: మండపల్లి గ్రామంలోని సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వానప్రస్థాశ్రమంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 'ఆతిథ్య నిలయం'నిర్మాణానికి పలువురు దాతలు ఆదివారం విరాళాలను అందజేశారు. సోంపేటకు చెందిన సానా నాగరాజు, సూర్యకుమారి దంపతులు రూ. 50 వేలు, బారువ గ్రామానికి చెందిన బత్తుల భోగేశ్వరరావు పది వేల రూపాయలను ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుళ్ల రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగ సంఘం నేత ఆబోతుల నారాయణమూర్తిని పెన్షనర్స్‌డే సందర్భంగా దుశ్శాలువతో తోటి పెన్షనర్లు సన్మానించారు.

ధనుర్మాస దీక్షలు ప్రారంభం

కవిటి:

సూర్యుడు ధనుస్సురాశిలో ప్రవేశించే పుణ్యకాలంలో సంభవించే శుభసమయాన గోదాదేవి రంగనాథుని కోసం పూజించే ధనుర్మాసదీక్షలు ఆదివారం నేత్రపర్వంగా ప్రారంభయ్యాయి. వేకువజామునుంచే వైష్ణవ ఆలయాల్లో యువతులు, వైష్ణవాన్ని పాటించే భక్తులు ధనుర్మాస దీక్షలు ప్రతీ ఏటా నిర్వహించడం సాంప్రదాయ బద్ధంగా నడుస్తోంది. ఆదివారం ప్రారంభమైన ఈ దీక్షలు జనవరి 14 భోగి పండుగ నాడు నిర్వహించే గోదారంగ నాథుల కల్యాణోత్సవంతో ముగుస్తోంది. కోరిన కోర్కెలు నెరవేరుతాయనే నమ్మకంతో ఏటేటా ఈ దీక్షలు చేసేవారి సంఖ్య పెరుగుతూ ఉంది. రోజూ ద్రవిడ ప్రబంధం తిరుప్పావై పాశురాలు రోజుకొకటిచొప్పున నెలరోజుల పాటు దీక్షలో ప్రధానంగా పారాయణం చేస్తారు. మండలంలోని కవిటి పట్టాభిరామ ఆలయం, ఆర్.భైరిపురం, కొత్తూరు సీతారామ ఆలయాలు, రాజపురం సీతారామాలయం, బెజ్జిపుట్టుగ చక్రధర ఆలయం, ప్రగడపుట్టుగ కోదండరామ ఆలయాల్లో ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.



కవిటి:ప్రగడపుట్టుగ కోదండరామాలయంలో ధనుర్మాసదీక్షల్లో మహిళలు

భక్తి శ్రద్ధలతో నగర సంకీర్తన

టెక్కలి రూరల్: రావివలస గ్రామంలోని వీరాంజనేయ స్వామి భజన బృందం ఆధ్వర్యంలో ఆదివారం నగర సంకీర్తన మేల్కొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా నెల రోజులు పాటు మేల్కొలుపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు భజన బృదం సభ్యులు తెలిపారు. తొలిరోజున వీరాంజనేయ ఆలయం వద్ద మొదలైన కార్యక్రమం గ్రామ వీధుల్లో సాగింది. ఈ కార్యక్రమం ఏటా ధనుర్మాసం ప్రారంభం నుంచి నిర్వహిస్తున్నట్టు యువకులు తెలిపారు.



టెక్కలి రూరల్:నగర సంకీర్తన చేస్తున్న దృశ్యం

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మందస: ఏపీటీఎఫ్ మందస మండల శాఖ విస్తృత స్థాయి సమావేశం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుభాష్‌బాబు ఆధ్యక్షతన, ఏపీటీఎఫ్ నాయకులు గవ్వ భీమారావు, నగిరి తారకేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన కార్యక్రమం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడుగా కర్రి పాపారావు, మండల అధ్యక్షుడుగా సవర కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్రి సుందరరావు, ఉపాధ్యక్షులుగా బమ్మిడి భైరాగి, సింహాచలపతి, పీటీజీ గైర్వాణి, డి.రామారావు, ఎస్.కోటేశ్వరి, వైకుంఠబెహరా, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.కరుణాకర్, వి.వి.వరప్రసాద్, సుశాంత్ కుమార్‌రాణో, డి.వైకుంఠరావు, బి.తిరుపతిరావు, డి.చంద్రశేఖర్, బి.రామారావు, ఎస్.ఢిల్లేశ్వరరావు, కె.జగదీశ్వరరావు, కె.ధనరాజు, పి.సత్యం, శ్యామలగౌరి, హరితారాణి, ఎస్‌కె హమీద్ ఎన్నికయ్యారు. ఆడిట్ కమిటీ, అకడమిక్ కమిటీ కన్వీనర్లు, మెంబర్లను కూడా ఏకగ్రీవం ఎన్నుకున్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రమాదంలో మరణించిన ఎమ్మెల్సీ షేక్‌సాబ్జీ, మందసలో పని చేసి మృతి చెందిన జి.కృష్ణప్రశాంతి, ఇంటిబెహరా కురా, బి.నవ్యలకు సంతాపసూచికంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.



నూతన కార్యవర్గ సభ్యులు

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



ఒడిశా పాటకు నృత్యం చేస్తున్న చిన్నారులు

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. దేశంలోని విభిన్న సంస్కృతులు, ఆచారాలను గుర్తు చేసేలా చిన్నారులు తమ నృత్యాలతో సందడి చేశారు. సెల్‌ఫోన్‌తో అనర్థాలను తెలియజేస్తూ ఇచ్చిన ప్రదర్శన ఆలోచింపజేసింది.

పౌరహక్కుల సంఘం పోస్టర్ ఆవిష్కరణ



: పోస్టర్ ఆవిష్కరణలో సంఘ సభ్యులు

కాశీబుగ్గ: పౌర హక్కుల సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కాశీబుగ్గ శివబాలయోగి ఆశ్రమంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 31న శ్రీకాకుళం బాపూజీ కళామందిరంలో నిర్వహించే 17వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు పత్తిరి దానేషు, ఉపాధ్యక్షుడు పిండి వెంకటరావు, కార్యదర్శి సోమనాథం, సభ్యులు వైకుంఠరావు, కృష్ణ, పూర్ణచంద్రరావు, డొక్కరి దానయ్య, డిల్లీరావు, పోతనపల్లి మురళీ ఉన్నారు.

గోదాదేవి మాలధారణ



గోదాదేవి మాలధారణలో భక్తులు

వజ్రపుకొత్తూరు రూరల్: రిట్టపాడులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం 25 మంది భక్తులు గోదాదేవి మాలధారణ చేశారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. జనవరి 14వ తేదీ వరకు దీక్ష పాటిస్తూ అదే రోజు గోదాదేవి కల్యాణం జరిపిస్తామని భక్తులు చెప్పారు.

సీతాపురం విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న ధరణిశ్రీ



మందస: బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

టెక్కలి: సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో టెక్కలి మండలం సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల పదో తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి ఎస్.విశాల్, తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.ధరణిశ్రీ లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బహుమతుల కార్యక్రమంలో ఆయా విద్యార్థులు ఉప విద్యా శాఖాధికారి జి.పగడాలమ్మ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు సత్తారు వేణికుమారి అభినందించారు.

మందస విద్యార్థుల ప్రతిభ

మందస: జిల్లాస్థాయిలో ఇటీవల జరిగిన గణిత పోటీల్లో మందస మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. మందస శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వడ్డి లాస్యప్రియ ఎనిమిదో ర్యాంకు, ఒడియా విభాగంలో దుష్మత్ ఐదో ర్యాంకు, సంజన బెహరా నాలుగో ర్యాంక్, సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బాడ శ్రీజ నాలుగో ర్యాంకు, కొత్తపలి పాఠశాలకు చెందిన పైల కీర్తన ఆరో ర్యాంకు, పొత్తంగి–సిరిపురం పాఠశాలకు చెందిన కొండపల్లి దీపిక ఏడో ర్యాంకు, ఒడియా విభాగంలో మోనాలినెపాక్ ఐదో ర్యాంకు సాధించారు. వీరంతా గణిత దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధికారులు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు సురేశ్‌చంద్ర పండా, సింహాచలపతి, వి.మురళీ, విద్యార్థుల తల్లిదండ్రులు వడ్డి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కుమార్ నాయక్‌కు సత్కారం

కాశీబుగ్గ: జార్ఖండ్ రాష్ట్రం బిలాయిలోని బిలాయి వాణి 27వ వార్షికోత్సవం సందర్భంగా పలాసకు చెందిన జానపద కళాకారుడు కుమార్ నాయకును నిర్వాహకులు ఆదివారం ఘనంగా సత్కరించారు. బిలాయిలోని జగన్నాథ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బిలాయివాణి పురస్కారాన్ని నాయక్‌కు అందించి గౌరవించారు. అధ్యక్షులు లండ రుద్రమూర్తి, కార్యదర్శి సాగూరు నారాయణస్వామి, మురిపెల్లి బాబూరావు, ప్రగతిశీల లేఖ్ సంఘ్ జాతీయ అధ్యక్షులు పి.లక్ష్మీనారాయణ, జనవాది సంఘ్ రాష్ట్ర అధ్యక్షులు పరదేశి రామ్ వర్మ, ప్రవాసాంధ్ర తెలుగు థియేటర్స్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అరసం రాష్ట్ర కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ పాల్గొన్నారు.



సత్కారం పొందుతున్న కుమార్ నాయక్

ఐక్యతతోనే పెన్షనర్ల సంఘం బలోపేతం



మందస: రిటైర్డ్ ఉపాధ్యాయుడు త్రినాథరావును సన్మానిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: సత్కారం పొందిన విశ్రాంత ఉద్యోగులు



కవిటి నకారా విగ్రహానికి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు



ఇచ్ఛాపురం: నకారీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

కవిటి: సభ్యుల ఐక్యతతోనే పెన్షనర్ల సంఘం బలోపేతమవుతోందని అధ్యక్షుడు గొండ్యాల జానకీరామయ్య అన్నారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని కవిటి మండలశాఖ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం నేత దివంగత డీఎస్ నకారా విగ్రహానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక బ్యాంకుల అధికారులు పాల్గొని మాట్లాడారు. వయస్సును అనుసరించి భారతీయ స్టేట్‌బ్యాంక్ పరిధిలో పెన్షనర్లకు రుణాలు అందించేందుకు తమ బ్యాంకు సంసిద్ధంగా ఉందని తెలిపారని సంఘంనేతలు అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్లు పండి బలరామ్మూర్తి, దండాశిరాణో, ప్రియా కృష్ణారావు, జన్నెల సూర్యవరప్రసాదరావు, సింహాచలపతిలను ఘనంగా సన్మానించారు.

మందసలో..

మందస: మందస పట్టణంలో పెన్షనర్ల దినోత్సవాన్న నిర్వహించారు. స్థానిక పెన్షనర్ల సంఘ భవనంలో సభాధ్యక్షుడు ఉప్పాడ రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా పెన్షనర్ల పితామహుడు ధర్మస్వరూప్‌నకరా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు అంపోలు త్రినాథరావు, వాయలపల్లి రామారావు, ఉమామహేశ్వరదాస్, జెన్నాభానుమతి, బమ్మిడి తేజావతిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి వాయలపల్లి నారాయణరావు, కోశాధికారి శిస్టు నబీనుచంద్ర, గొర్లె సాంబమూర్తి, మజ్జి బాబురావు, కొర్ల వాసుదేవరావు, బమ్మిడి కృష్ణారావు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

కాశీబుగ్గ: కాశీబుగ్గ కన్యాకా పరమేశ్వరి ఆలయ కల్యాణ మండపంలో అఖిల భారత్ పింఛన్‌దారుల మహా జనసభ ఆదివారం జరిగింది. పూర్వపు అధ్యక్షుడు పైల సూర్యనారాయణ, అధ్యక్షులు తమ్మినాన మాధవరావులతో పాటు 18 మంది విశ్రాంత ఉద్యోగులను దుశ్శాలువలతో సత్కరించి గౌరవించారు. ముఖ్యఅతిథిగా సబ్ ట్రెజరీ అధికారి ఎల్.రామారావు, సెక్రటరీ నెమలిపురి అప్పారావు, జనరల్ సెక్రటరీ బి.నరసింగరావు, టి.వైరెడ్డి మాస్టారు, డాక్టర్ తెప్పలకృష్ణమూర్తి, బూరెల జగ్గారావు, తమ్మినాన కుశరాజు, సుందరరావు, తమ్మినాన వైకుంఠరావు, భగీరథ పాణిగ్రహీ, బొల్లోబో దొర, హనుమంతు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పింఛన్‌దారుల దినోత్సవాని నిర్వహించారు. పింఛనదారుల సంఘ పితామహుడు డి.ఎస్.నకారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు మాట్లాడుతూ.. పెన్షనర్ల సంఘ భవనం కోసం స్థలం మంజూరుకు కృషి చేస్తానన్నారు.

విద్యా సదస్సు కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న యూవీవీప్రతినిధులు

పలాస: రంగోయి గ్రామంలోని ఉద్దానం విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 24న విద్యాసదస్సు నిర్వహిస్తున్నట్టు వేదిక ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు నీలావతి యూవీవీ గ్రంథాలయంలో ఆదివారం దానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఉద్దానం ప్రాంతంలో ప్రభుత్వం నామినేట్ చేసిన పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు ముందస్తు నిర్వహిస్తున్న ప్రతిభా పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జరిగే విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. సదస్సులో వ్యక్తిత్వ వికాస నిపుణులు, మేధావులు, ప్రముఖ వైద్యులు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో యు.వి.వి. అధ్యక్షుడు జోగారావు, కార్యదర్శి బి.చిన్నారావు, ఎం.కామేష్, కుత్తుం ప్రకాశరావు, టి.వాసు, కుత్తుం వినోద్, సుధాకర్, సీతారామయ్య, పోతనపల్లి గీతమ్మ, లోకేశ్వరరావు, మాధవరావు, కృష్ణారావు, బాలరాజు, టి.మహేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి ఒడియా అర్చక సంఘ సమస్యలు

సోంపేట: ఒడియా బ్రాహ్మణ అర్చక సంక్షేమ సంఘం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వక్తలు పేర్కొన్నారు. సోంపేట తాలుకా ఒడియా బ్రాహ్మణ అర్చక సంక్షేమ సంఘం నాలుగో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఒడియా బ్రాహ్మణ సంక్షేమసంఘ జిల్లా అధ్యక్షుడు శివాజీ పాణిగ్రాహి మాట్లాడుతూ.. ఒడియా బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కార దిశగా ముందుకు పోదామని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిదులంతా సమిష్టిగా ఉండి సంఘంలోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిని సంఘ ప్రతినిధులు దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అర్చక సంఘ ప్రతినిధులు కూర్మనాథ పాణిగ్రాహి, భునేశ్వర్ ప్రసాద్ పాణిగ్రాహి, విశ్వనాథ పాణిగ్రాహి, సింహాచలం పాడి, షణ్ముఖపాణిగ్రాహి, రమేష్‌కుమార్ పాణిగ్రాహి, నారాజు పాణిగ్రాహి, తాలుకా పరిధిలోని 500 మంది సభ్యులు పాల్గొన్నారు.



శివాజీ పాణిగ్రాహి సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

మంత్రి అప్పలరాజుకు కృతజ్ఞతలు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ వైఎస్సార్‌సీపీ జిల్లా పబ్లిక్‌వింగ్ కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. దీంతో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పదవి రావడానికి కృషి చేసినందుకు మంత్రికి సంతోష్‌కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, మందస మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యం, నాయకులు మద్దిల రాజు, యెలకల మోహనరావు, బమ్మిడి బాలకృష్ణ ఉన్నారు.



మంత్రి అప్పలరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సంతోష్‌కుమార్

పలు కుటుంబాలకు వాణి పరామర్శ

టెక్కలి: వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ఆదివారం పలు కుటుంబాలను పరామర్శించారు. టెక్కలిలో వైద్యుడు ఎన్.వి.నాయుడు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని, నందిగాం మండలం జడ్యాడ గ్రామంలో లైశెట్టి నారాయణరావు కుటుంబాన్ని, హరిశ్చంద్రాపురంలో గురువెల్లి గోవిందరావు, కోట కృష్ణమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈమెతో పాటు ఒడిశా పర్లాఖిమిడి ఎమ్మెల్యే కోడూరు నారాయణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.ధర్మారావు, జి.కేశవరావు, బి.దివాకర్, పి.సత్యం, మొర్రి శంకర్, కోరాడ కామేష్ ఉన్నారు.



జడ్యాడలో నారాయణరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న దువ్వాడ వాణి

ధనరాజులమ్మకు ప్రత్యేక పూజలు

ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో పూజలందుకుంటున్న ధనరాజుల తులసమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలతో పాటు ఒడిశా సుమండీ, సామంతపల్లి, పాత్రపురం, రొంపా గ్రామాల నుంచి భక్తులు మేళ తాళాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అమ్మవారిని ఊరేగించి, మొక్కుబడులు తీర్చుకున్నారు.



